ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
03-11-2024
ఆదివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 58 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

## అమెరికా ఎన్నికలు
### కీ రోల్ లో నేటివ్ ఇండియన్స్



✍ జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 2,:

అమెరికా అధ్యక్ష ఎన్నికలకు మరో 3 రోజులే గడువు ఉంది. నంవంబర్‌లోకి ఎంటర్ అయ్యాం. దీంతో అగ్రరాజ్యం ఓటర్లు ఎన్నికల మూడ్‌లోకి వెళ్లారు. ఎవరికి ఓటేయాలో డిసైడ్ అవుతున్నారు. తమ అధినేత ఎవరు కావాలో నిర్ణయం తీసుకుంటున్నారు. అమెరికా ఓటర్లు తమ అధినేతను నిర్ణయం తీసుకునే పనిలో నిమగ్నం అయ్యారు. నవంబర్ 5న నిర్వహించే పోలింగ్‌లో తమ తీర్పును వెల్లడించేందుకు సిద్ధమవుతున్నారు. ఇకప్రపంచ దేశాలు కూడా అగ్రరాజ్యాధినేత ఎవవుతారు.. తమకు ఎవరు అయితే లాభం.. ఎవరు అయితే నష్టం అని లెక్కలు వేసుకుంటున్నాయి. యావత్

...మిగతాది 2 లో

## ఇండియాలో బ్రిటన్ కింగ్ ట్రీట్మెంట్



✍ జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 2:

బ్రిటన్.. భారత్‌ను 200 ఏళ్లు పరిపాలించిన దేశం. మన సంపదను కొల్లగొట్టిన సామ్రాజ్యవాద రాజ్యం. ప్రపంచంలో ఎంతో అభివృద్ధి చెందిన దేశం. కానీ, రాజు వైద్యం కోసం మళ్లీ భారత్‌కు వచ్చారు. బ్రిటిష్ పాలనలో భారతీయులు సుమారు 200 ఏళ్లు కట్టు బానిసల్లా బతికారు. మనల్ని పాలిస్తూ.. మన సంపదను తరలించుకుపోయారు. వ్యాపారాన్ని విస్తరించారు. 1947, ఆగస్టు 15న స్వాతంత్ర్యం ఇచ్చారు. మనకన్నా ఎంతో అభింద్ధి చెందిన దేశం బ్రిటన్. ఆదేశ అభివృద్ధిలో భారతీయుల శ్రమ, కష్టం ఉన్నాయి. ఇంత అభివృద్ధి చెందిన దేశం.. నేటికీ కొన్ని విషయాల్లో

...మిగతాది 2 లో

## 23వేల కోట్లకు చేరిన అప్పు..




✍ జయభేరి, విజయవాడ, నవంబర్ 2:

రాష్ట్ర ప్రభుత్వం నిధులను సమకూర్చే ప్రక్రియలో భాగంగా.. అప్పు కోసం ఆస్తులను ఇండెంట్ పెడుతుంది. ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ బాండ్లను కూటమి ప్రభుత్వం వేలానికి పెట్టింది. ఇప్పటివరకు ఆరుసార్లు రూ. 20,000 కోట్ల అప్పు కోసం సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. తాజాగా ఈనెల 29న నిర్వహించిన సెక్యూరిటీస్ వేలంలో మరో రూ. 3,000 కోట్ల అప్పు కోసం ఇండెంట్ పెట్టింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఈకుబేర్) వేలం వేసింది. కాంపిటీటివ్, నాన్ కాంపిటీటివ్ బిడ్స్ రూపంలో ఆర్‌బీఐ వాటిని విక్రయించింది.

...మిగతాది 2 లో



...మిగతాది 2 లో

# యూనివర్సిటీలపై నమ్మకం కలిగేలా చేయండి
### వీసీలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం!

యూనివర్సిటీలపై నమ్మకం కలిగించేలా పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి వైస్ ఛాన్సలర్లకు దిశానిర్దేశం చేశారు. సీఎంతో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల నూతన వైస్ ఛాన్సలర్లు భేటీ అయ్యారు. ఈ సంధర్భంగా సీఎం వారితో మాట్లాడుతూ...కొంత కాలంగా యూనివర్సిటీల పైన నమ్మకం తగ్గుతోందని అన్నారు. యూనివర్సిటీల గౌరవాన్ని పెంచాలని ఆదేశించారు. యూనివర్సిటీల్లో వ్యవస్థలు దెబ్బతిన్నాయని, వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలి చేయాలని సూచించారు.

యూనివర్సిటీల ప్రస్తుత పరిస్థితి పైన సమగ్ర అధ్యయనం చేసి చర్యలు మొదలు పెట్టాలని చెప్పారు. అవసరమైతే కన్సల్టెన్సీ లను ఏర్పాటు చేసుకొని నివేదిక తయారు చేసుకోవాలని అన్నారు. వైస్ ఛాన్సలర్లకి ఎవరి ప్రభావితంతో పోస్ట్ లు ఇవ్వలేదని, మెరిట్, సామాజిక సమీకరణాల ఆధారంగానే వైస్ ఛాన్సలర్లను ఎంపిక చేసినట్టు స్పష్టం చేశారు. కాబట్టి ఆ బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.తప్పు జరిగితే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సో వస్తుందని హెచ్చరించారు. మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్ల కి స్వేచ్ఛ ఉంటుందని, ప్రభుత్వ సహకారం కూడా ఉంటుందని స్పష్టం చేశారు. యూనివర్సిటీ లను 100 శాతం ప్రక్షాళన చేయాలని, గతంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లను విద్యార్థులు ఏళ్ల తరబడి గుర్తు పెట్టుకునేవాళ్లని తెలిపారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. యూనివర్సిటీల్లో మత్తు పదార్థాల విక్రయాల పైన ద్రుష్టి సారించాలని చెప్పారు. అలాంటి అలవాట్లు ఉన్న విద్యార్థులను గమనించి కౌన్సెలింగ్ ఇవ్వాలని చెప్పారు.న్నత విద్యా మండలిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర యూనివర్సిటీలను నూటికి నూరు శాతం ప్రక్షాళన

...మిగతాది 2 లో



## పాదయాత్రకు సిద్ధమౌవుతున్న కేటీఆర్

✍ జయభేరి, హైదరాబాద్, నవంబర్ 2:

తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఓ వైపు నేతలు, మరోవైపు కేడర్ వెళ్లిపోవడంతో దిక్కుతోచని స్థితిలో పడింది కారు పార్టీ. కొత్త కొత్త అస్త్రాలను తెరపైకి తెస్తోంది. లేటెస్ట్‌గా రాష్ట్రమంతా పాదయాత్రకు సిద్ధమవుతున్నారు కేటీఆర్రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత చాలా ఇబ్బందులు పడుతోంది కారు పార్టీ. అధికార పార్టీ నుంచి వస్తున్న మాటల యద్ధాన్ని ఎదుర్కోలేక పోతోంది. ఈ క్రమంలో నానా ఇబ్బందులు పడుతున్నారు ఆ పార్టీ నేతలు. ఈ విషయంలో హైకమాండ్ దిక్కుతోచని పరిస్థితిలో పడింది. ఉద్యమాలతో ప్రత్యేక రాష్ట్రం సాధించిన బీఆర్ఎస్ పార్టీ కూడా ఇతర పార్టీల తరహాలోనే అధికార మార్గాలు వెదుకుతున్నట్లుగా కనిపిస్తోంది. పదేళ్లు అధికారాన్ని

...మిగతాది 2 లో

## మోడీ.. రేవంత్ ట్విట్టర్ వార్



✍ జయభేరి, హైదరాబాద్, నవంబర్ 2:

మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల వేళ జాతీయ పార్టీల మధ్య ట్వీట్ల వార్ ముదిరి పాకాన పడింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల గురించి ప్రధాని నరేంద్రమోదీ చేసిన ట్వీట్‌పై తనదైన శైలిలో రిప్లై ఇచ్చారు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలో తాము చేసిన పనులను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు సీఎం రేవంత్. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన దుష్పరిపాలన సరి చేస్తూ వస్తున్నట్లు రాసుకొచ్చారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేశామని, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ అందులో పేర్కొన్నారు.తెలంగాణలో బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం రెండు వాగ్దానాలను అమలు చేసిందన్నారు. ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రజలకు 10 లక్షల వరకు అందుబాటులోకి తెచ్చామన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి

...మిగతాది 2 లో

## ఆ పది రాష్ట్రాల్లోనే సౌండ్ పార్టీలు

▶▶ మొదటిపేజీ తరువాయి

## నమ్మకం కలిగేలా చేయండి

చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను మెరుగుపరచడం, విద్యా ప్రమాణాలను పెంచడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని యూనివర్సిటీ వీసీలతో సమావేశం నిర్వహించారు. గడిచిన పదేళ్లలో ఉన్నత విద్యా వ్యవస్థను పునరుద్ధరించడం అవసరం అని పేర్కొన్నారు. ఈ మేరకు కొత్తగా నియమితులైన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాలకృష్ణా రెడ్డితో పాటు అన్ని యూనివర్సిటీల వైస్ చాన్సలర్లను జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారుచాన్సలర్ పోస్టులకు ఎటువంటి ప్రభావం లేకుండా, మెరిట్, సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపికలు జరిపినట్లు సీఎం స్పష్టం చేశారు. చైర్మన్, వీసీలకు ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. గతంలో విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన వీసీల మాదిరిగా, నేటి వీసీలు కూడా విద్యారంగంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. యూనివర్సిటీల గౌరవాన్ని పెంచే దిశగా ప్రక్షాళన చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.యూనివర్సిటీల ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేయాలని, అవసరమైతే కన్సల్టెన్సీల సేవలు పొందాలని సూచించారు. వర్సిటీలకు ఉన్న నాణ్యతా ప్రమాణాలను పెంచే చర్యలను చేపట్టాలని సలహా ఇచ్చారు. వీసీలకు స్వేచ్ఛగా పని చేసే అవకాశం ఉంటుందని, ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతుందని చెప్పారు. అయితే, తప్పు జరిగితే తగిన చర్యలు తీసుకునే బాధ్యతను సైతం వీసీలపై ఉంచారు.

## మోడీ.. రేవంత్ ట్విట్టర్ వార్

ఏడాది కాకముందే ఇచ్చిన వాగ్దానం ప్రకారం.. రైతుకి భరోసా ఇస్తూ రుణమాఫీని అమలు చేశామన్నారు. దీనిద్వారా దాదాపు 22 లక్షల 22 వేల మంది రైతులకు రెండు లక్షల వరకు రుణాలన్నీ మాఫీ చేశామని వెల్లడించారు. కేవలం 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని వివరించారు.భాజపా పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం 500 రూపాయలకే సిలిండర్ ఇస్తున్నామని గుర్తు చేశారు. ఇప్పటి వరకు 1.31 కోట్లకు లబ్ది పొందారని వివరించారు. దాదాపు 43 లక్షల మందికి సిలిండర్ పథకం ద్వారా లబ్ది చేకూరిందన్నారు.మరో స్కీమ్ గురించి వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి. 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఈ విషయంలో మహిళలు మా ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వం దశాబ్ద కాలంగా ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం 11 నెలల్లో 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. అందులో గ్రూప్ 1, 2, 3, 4 పోస్టులు ఉన్నాయని వివరించారు. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డుగా వర్ణించారు.స్కూల్ విద్యార్థులను గత ప్రభుత్వ విస్మరించిందని, దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో డైట్, కాస్మోటిక్ ఛార్జీలను 40 శాతానికి పైగా పెంచామన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నది పునరుజ్జీవానికి శ్రీకారం చుట్టామన్నారు. దాన్ని పునర్వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని రాసుకొచ్చారు.10 ఏళ్లలో ఆక్రమణలకు గురైన సరస్సులు, చెరువులను పరిరక్షిస్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఒక్క చెరువు ఆక్రమణకు గురికాలేదన్న విషయాన్ని నొక్కి వక్కానించారు.ప్రస్తుతమున్న మూడు నగరాలు కాకుండా ఫోర్త్ సిటీ నిర్మాణానికి ప్లాన్ చేస్తున్నామని, మాస్టర్ ప్లాన్ ఖరారు కావాల్సి ఉందన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, స్పోర్ట్స్ యూనివర్శిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చుస్తున్నామని అందులో ప్రస్తావించారు.

మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీ టార్గెట్ గా పలు విమర్శలు సంధించారు. కాంగ్రెస్ పార్టీ బూటకపు వాగ్దానాల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఎక్స్ ప్లాట్ ఫాం వేదికగా ప్రత్యర్థులపై ఘాటు విమర్శలు చేశారు. "కాంగ్రెస్ కు ఓటేస్తే అది పాలన ఉండదు, ఆర్థిక వ్యవస్థ బలహీన పడుతుంది, దోపిడి పెరుగుతుంది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. హర్యానా ప్రజలు వారి అబద్ధాలను ఎలా తిప్పికొట్టారో.. స్థిరమైన అభివృద్ధికి నిరంతరం శ్రమించే ప్రభుత్వానికి ఎలా పట్టగట్టారో దేశమంతటికీ తెలుసు. భారతదేశ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు..ర్ణాటకలో, కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయాలలో బిజీగా ఉంది.. అభివృద్ధిని అందించడానికి కూడా ఇబ్బంది పడుతోంది.. అంతే కాదు, ఇప్పటికే ఉన్న పథకాలను కూడా వెనక్కి తీసుకోబోతున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. గతంలో, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో వారు ఐదేళ్లపాటు ఎప్పుడూ చూడని కొన్ని పథకాలపై వాగ్దానం చేశారు. కాంగ్రెస్ ఎలా పని చేస్తుందో చెప్పడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి".. అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు."నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న ఏ రాష్ట్రంలో చూసినా ఆర్థిక పరిస్థితి రోజు రోజుకీ అధ్వాన్నంగా మారుతోంది. ఇచ్చిన హామీలు నెరవేరడం లేదు. ఇది నిజంగా నమ్మి ఓటేసిన ప్రజల్ని మోసం చెయ్యడమే. ఇలాంటి రాజకీయాల వల్ల పేదలు, యువకులు, మహిళలు, రైతులు బాధితులవుతున్నారు. అమలు చెయ్యలేని హామీలు ఇవ్వడం సులభమే కానీ, వాటిని అమలు చెయ్యడం కష్టమన్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కూడా గుర్తిస్తోంది. ఎన్నికల ముందు ఎన్నెన్నో చెబుతారు. వాటిని అమలు చెయ్యడం ఎప్పటికీ సాధ్యం కాదని వారికి కూడా తెలుసు" అంటూ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకొని విమర్శలు కురిపించారు.

## పాదయాత్రకు.. కేటీఆర్

చెలాయించిన గులాబీ పార్టీ పవర్ కోల్పోయిన తర్వాత..జరుగుతున్న పరిణామాలు..అధికార పార్టీ అరాచకలపై గళమెత్తి ప్రజలకు వినిపిస్తోంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియా ఎక్స్ ద్వారా ఆస్క్ కేటీఆర్ పేరుతో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగానే తాను త్వరలోనే రాష్ట్ర వ్యాప్తం పాదయాత్ర చేపడతానని చెప్పారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్ష మేరకు ప్రజల పక్షాన పోరాడతామన్నారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు గులాబీ నేత. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్ మొదలుపెట్టిన పాదయాత్రను జగన్, చంద్రబాబు,లోకేష్పాలో అయి అధికారాన్ని చేజిక్కించుకున్నారు. ఇప్పటి వరకు తెలంగాణలో సంపూర్ణ పాదయాత్ర చేసిన నేతలు లేరు. కాబట్టి ఆ పాదయాత్ర కేటీఆర్ చేసి ప్రజలకు దగ్గరవడంతో పాదయాత్ర సెంటిమెంట్ తో పార్టీకి పూర్వ వైభవం తేవాలని భావిస్తున్నారు కేటీఆర్. ఇటీవల బీఆర్ఎస్ ఏ అంశం ఎత్తుకున్నా బూమరాంగ్ అవుతోంది. కీలక నేతలపై ప్రభుత్వం నుంచి కౌంటర్ ఎటాక్ మొదలవుతోంది. దీన్ని ధీటుగా ఎదుర్కోలేక నేతలు, కేడర్ చెల్లాచెదురవుతోంది. దీన్ని బయటపడాలంటే ఒక్కటే మార్గాన్ని ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. నేరుగా ప్రజల్లోకి వెళ్లడమే ఉత్తమని భావించింది.తెలంగాణలో అధికారాన్ని చేజార్చుకున్న బీఆర్ఎస్ పార్టీ దాన్ని తిరిగి పొందేందుకు అనేక మార్గాలు వెదుకుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయంతో సగం ఢీలా పడ్డ గులాబీ దళం..ఆ తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కూడా పట్టు నిలుపుకోలేకపోయింది. దీంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్నీ విధాలుగా బీఆర్ఎస్ ను ఆపార్టీ నేతలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాల్ని అమలు చేయకుండా మోసం చేయడమే కాకుండా ఇవేంటని ప్రశ్నిస్తున్న తమ సోషల్ మీడియా ఆర్మీపై వేధింపులు, తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తోందని ఆస్క్ కేటీఆర్ అంటున్నారుపాదయాత్ర ఎప్పటి నుంచి మొదలుపెడతారు అనేది ప్రస్తుతానికి క్వశ్చన్ మార్క్ అని చెప్పువచ్చు. అధికారంలోరావడానికి నేతలు ఎంచుకునే ఏకైక మార్గం పాదయాత్ర. గతంలో చాలామంది నేతలు ఆ అస్త్రాన్ని ప్రయోగించారు.. సక్సెస్ అయ్యారు.రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిన కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం కోలుకోవడం ఇప్పట్లో అయ్యే పని కాదన్నారు. అందుకే తాను ప్రజల పక్షాన కొట్లాడేందుకు ఎంతకైనా తెగిస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న ప్రజావ్యతిరేకతతో పాటు హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రజలు ఓడిస్తారని ..కచ్చితంగా బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేటీఆర్ జోస్యం చెప్పారు.పాదయాత్ర తెలుగు రాష్ట్రాల్లో ఓ ట్రెండ్ సెట్. పాదయాత్ర చేస్తే ఆపార్టీ అధికారంలోకి రావడం ఖాయమని..ఆ నేత కీలక పదవి వరిస్తుందనే సెంటిమెంట్ క్రియేట్ అయింది. దీన్ని మొదటగా దివంగత నేత , మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి రుజువు చేసి చూపిస్తే ..ఆ తర్వాత చంద్రబాబు, జగన్, లోకేష్ వంటి కీలక నేతలు కూడా రాష్ట్ర వ్యాప్త పాదయాత్ర చేసి తిరిగి పదవులు పొందారు. ఇప్పుడు కేటీఆర్ వ్యూహం కూడా అదే అన్నట్లుగా తెలుస్తోంది.

# ఆ పది రాష్ట్రాల్లోనే సౌండ్ పార్టీలు

**దేశంలో సంపన్నులు పెరుగుతున్నారు. 2023 ఐటీఆర్ లెక్కల ప్రకారం.. భారత్‌లో కోటీశ్వరులు పెరిగారు. గడిచిన పదేళ్లలో కోటీశ్వరులు బాగా పెరిగారు. అయితే ఈ సంపన్నులు కూడా కొన్ని రాష్ట్రాల్లోనే ఎక్కువగా ఉన్నారు.**





**జయభేరి, ముంబై, నవంబర్ 2:**
భారతదేశంలో గడిచిన పదేళ్లుగా కోటీశ్వరులు పెరుగుతున్నారు. 2014కు ముందు మన దేశంలో ఉన్న కోటీశ్వరలుతో పోలిస్తే.. 2023లో కోటీశ్వరులు భారీగా పెరిగారు. గతంలో కూడా వీరు ఉన్నారు. కానీ, ఐటీ చెల్లించేవారు కాదు. పదేళ్లుగా కేంద్రం తీసుకుంటున్న చర్యలతో పన్ను చెల్లించేవారు పెరుగుతున్నారు. దీంతో వీరి వివరాల ఆధారంగానే కేంద్రం దేశంలో కోటీశ్వరులు పెరుగుతున్నట్లు ప్రకటిస్తోంది.

గడిచిన ఐదేళ్లలో అయితే కోటీశ్వరులు చెపుపకోదగిన స్థాయిలో పెరిగారు. అయితే సంసన్నులు కొన్ని రాష్ట్రాలకే పరిమితమవుతున్నారు. సంపద కొన్ని రాష్ట్రాల్లోనే పెరుగుతోంది. 2024లో ఎక్కువ మంది ధనవంతులు ఉన్న రాష్ట్రాల జాబితాను హురున్ ఇండియా రిచ్ లిస్టు విడుదల చేసింది. ఏ రాష్ట్రంలో ఎంత మంది ధనవంతులు ఉన్నారనే విషయాన్ని కూడా ఇందులో తెలిపింది. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో 2020తో పోలిస్తే ధనవంతులు పెరగగా, తమిళనాడు, కర్ణాటకలో తగ్గారు. ఇది ఆ రాష్ట్రాల ఆర్థిక కార్యకలాపాల పెరుగుదలను, సంపద సృష్టిని ప్రతిబింబిస్తుంది.

## అగ్రస్థానంలో మహారాష్ట్ర..

దేశంలో ధనవంతులు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో మొదటి స్థానంలో ఉంది మహారాష్ట్ర. ఈ రాష్ట్రంలో మొత్తం 470 మంది సంపన్నులు ఉన్నారు. 2020లో 247 మంది ఉండగా, గడిచిన నాలుగేళ్లలో వీరి సంఖ్య 222 పెరిగింది. ఇక తర్వాతి స్థానంలో ఢిల్లీ నిలిచింది. ఈ రాష్ట్రంలో 2020లో 128 మంది ఉండగా, ఇపుపడు 213కు చేరింది. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్ రాష్ట్రంలో 129 మంది, దక్షిణాది రాష్ట్రం తమిళనాడులో 119 మంది ధనవంతులు ఉన్నట్లు హురున్ ఇండియా రిచ్‌లిస్ట్ వెల్లడించింది. రాష్ట్రాల్లో 2020లో వరుసగా 60, 65, మంది ధనవంతులు మాత్రమే ఉండేవారు.

గుజరాత్, తమిళనాడులోనూ ధనవంతుల గణనీయంగా పెరిగారు.ఇక తెలంగాణలో 109 మంది ధనవంతులు ఉన్నారు.

2020లో తెలంగాణలో కేవలం 54 మంది సంపన్నులు ఉండగా, ప్రస్తుతం రెట్టింపు అయింది. ఇక ఐటీ రాజధాని కర్ణాటకలో సంపన్నులు తెలంగాణ కన్నా తక్కువ. ఈ రాష్ట్రంలో 108 మంది ఉన్నారు. 2020లో కర్నాటకలో 72 మంది ఉన్నారు. నాలుగేళ్లలో పెరిగినా, తెలంగాతో పోలిస్తే పెరుగుదల తక్కువగా ఉంది.-పశ్చిమబెంగాల్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కూడా సంపన్నులు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల జాబితాలో ఉన్నాయి. ఈ రాష్ట్రాల్లో వరుసగా 70, 40, 36, 28 మంది సంపన్నులు ఉన్నారు. 2020లో ఈ రాష్ట్రాల్లో ధనవంతుల సంఖ్య వరుసగా 32, 16, 9, 9గా మాత్రమే ఉండేది. గడిచిన నాలుగేళ్లలో కుబేరుల సంఖ్య భారీగా పెరిగింది.

## వెనుకబడిన తమిళనాడు, కర్ణాటక..

2020లో ధనవంతుల జాబితాలో ముందు వరుసలో ఉన్న తమిళనాడు, కర్ణాటక ఈసారి వెనుకబడ్డాయి. ఆ రాష్ట్రాల్లో సంపన్నులు పెరిగినా, వృద్ధిరేటు తక్కువగా ఉంది. మొత్తంగా 2024లో మనదేశంలో ఉన్న ధనవంతుల సంఖ్య 1,322. 2020లో ఈ సంఖ్య కేవలం 693 మాత్రమే. నాలుగేళ్లలో ధనవంతులు రెట్టింపు అయ్యారు.

## 23వేల కోట్ల అప్పు..

**జూన్ 11న రూ.2,000 కోట్లు..**
కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే జూన్ 11న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 2,000 కోట్ల (రూ.500 కోట్లు, రూ.500 కోట్లు, రూ.1,000 కోట్లు) అప్పు కోసం ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.500 కోట్ల విలువ చేసే రెండు సెక్యూరిటీ బాండ్ల, రూ.1,000 కోట్ల విలువ చేసే ఒక సెక్యూరిటీ బాండ్ రాష్ట్ర ప్రభుత్వం వేలానికి పెట్టింది. మొదటి రూ.500 కోట్ల బాండు 15 ఏళ్లు, రెండో రూ.500 కోట్ల బాండు 19 ఏళ్లు, రూ.1,000 కోట్ల బాండ్ 21 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

**జూన్ 25న రూ.2,000 కోట్లు..**
జూన్ 25న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 2,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున రెండు బాండ్లు) అప్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే రెండు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 11 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 20 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

**జులై 2న రూ.5,000 కోట్లు..**
జులై 2న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 5,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున ఐదు బాండ్లు) అప్పు కోసం ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే ఐదు సెక్యూరిటీ బాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 9 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 12 ఏళ్లు, మూడు రూ.1,000 కోట్ల బాండు17 ఏళ్లు, నాలుగో రూ.1,000 కోట్ల బాండు 21 ఏళ్లు, ఐదో రూ.1,000 కోట్ల బాండు 24 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

**జులై 16న రూ.2,000 కోట్లు..**
జులై 16న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో రూ. 2,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున రెండు బాండ్లు) అప్పునకు ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే రెండు సెక్యూరిటీ బాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 16 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 19 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

**జులై 30న రూ. 3,000 కోట్లు..**
జులై 30న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 15 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 20 ఏళ్లు, మూడో రూ.1,000 కోట్ల బాండు 25 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

**ఆగస్టు 27న రూ. 3,000 కోట్లు..**
ఆగస్టు 27న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పునకు ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 12 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 17 ఏళ్లు, మూడో రూ.1,000 కోట్ల బాండు 22 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

**అక్టోబర్ 1న రూ.3,000 కోట్లు..**
అక్టోబర్ 1న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పు కోసం ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 14 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 20 ఏళ్లు, మూడో రూ.1,000 కోట్ల బాండు 24 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

**అక్టోబర్ 29న రూ.3,000 కోట్లు..**
అక్టోబర్ 29న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పునకు ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 15 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 19 ఏళ్లు, మూడో రూ.1,000 కోట్ల బాండు 23 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

## బ్రిటన్ కింగ్ ట్రీట్మెంట్

భారత్‌పై ఆధారపడుతోంది. తాజాగా బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్-3 ఆయన భార్య క్వీన్ కెమిల్లా.. భారత్‌లో రహస్యంగా పర్యటించారు. అక్టోబర్ 27 నుంచి దంపతులు బెంగళూరులో ఉన్నట్లు సమాచారం. అక్కడి ఓ వెల్నెస్ కేంద్రంలో చికిత్స తీసుకుంటున్నట్లు మీడియా వర్గాలు తెలిపాయి. ఈ సెంటర్‌లో యోగా, మెడిటేషన్ సాధనలో సమయం గడుపుతున్నట్లు తెలుస్తోంది. మీడియా కథనాల ప్రకారం.. కింగ్ చార్లెస్-3 దంపతులు అక్టోబర్ 21 నుంచి 26 వరకు కామన్‌వెల్త్ ప్రభుత్వానినేతల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కింగ్ దపంతులు సమోవా నుంచి నేరుగా భారత్‌కు వచ్చారు. ఈ పర్యటనను భారత్ కూడా రహస్యంగా ఉంచింది. వ్యక్తిగత పర్యటన కావడంతో భారత్ కూడా ఎలాంటి అధికారిక ఏర్పాట్లు చేయలేదు. చికిత్సకోసం వారు బెంగళూరులోని వెల్‌నెస్ సెంటర్‌కు వచ్చిటనుల సమాచారం. అక్కడ వారు వివిధ థెరపీలు చేయించుకున్నారట.బ్రిటన్ రాజుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కింగ్ చార్లెస్-3 భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఆయన వేల్స్ యువరాజుగా ఉన్న సమయంలో పలుమార్లు బెంగళూరులోని వెల్‌నెస్ సెంటర్‌కు వచ్చేవారు. తన 71వ పుట్టిన రోజు కూడా ఇక్కడే జరుపుకున్నారు. 2022లో క్వీన్ ఎలిజిబెత్ మరణం తర్వాత చార్లెస్ రాజుగా బాధ్యతలు చేపట్టారు. ఇక రాజు దంపతులు చికిత్స పొందుతున్న ఆస్పత్రి సమేథనహళ్లి ఉంది. దీనిని డాక్టర్ ఇస్సాక్ మథాయ్, డాక్టర్ సుజా ఇస్సాక్ ఏర్పాటు చేశారు. ఇందులో ఆయుర్వేదం, నేచురోపతి, ఆక్యుప్రెషర్, యోగా, హోమియోపతి, ఇతర సంప్రదాయ చికిత్సలు చేస్తారు. కింగ్ చార్లెస్-3 ఇక్కడికి ఇప్పటి వరకు తొమ్మిదిసార్లు వచ్చారని సమాచారం.

## అమెరికా ఎన్నికలు

ప్రపంచ మంతా ఇప్పుడు అమెరికా వైపే చూస్తోంది. ఇందుకు కారణం లేకపోలేదు. ప్రపంచంలో ఉన్న మెజారిటీ దేశాలు అమెరికాపై ఆధారపడినవే. అందుకే అమెరికాకు జలుబు చేస్తే.. ప్రపంచానికి జ్వరం వస్తుందని చాలా మంది చెబుతుంటారు. ఈ ప్రభావం నుంచి బయటపడాలని ప్రయత్నాలు చేస్తున్నా.. బయటపడలేకపోతున్నాయి. అందుకే అధ్యక్ష ఎన్నిల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎ దురు చూస్తున్నాయి. ఇక భారతీయులు ఈసారి అమెరికా ఎన్నికల్లో ఎక్కువగా ఇన్‌వాల్వ్ అవుతున్నారు. ఎందుకంటే.. భారతీయుల భవితవ్యం నూతన అధినేతపైనే ఆధారపడి ఉంటుంది. ఎన్నికల్లో భారతీయుల ఓట్లు కీలకం కానున్నాయి. అందుకే తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. భారత వ్యతిరేకి ఎగిలిస్తే భారతీయుల అమెరికా కల చెదురుతుంది. అనుకూలమైన నేత గెలిస్తే అవకాశాలు పెరుగతాయి. ఎన్నికల రేసులో ఉన్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తునర్న వ్యూహాలు పూర్తిగా భారతీయ రాజకీయాలను తలపిస్తున్నాయి.రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఈసారి ఎన్నికల్లో ఎక్కువగా భారత ప్రధాని నరేంద్ర మోదీని ఫాలో అవుతున్నారు. ఇటీవల ట్రంప్ పూర్తి గార్బేజ్ కలెక్షన్స్ చేసేవారి యూనిఫాంలో ప్రచారం చేశారు. కమలా హారిస్‌కు ఓటు వేస్తే చెత్తతప్ప ఏమీ ఉండదని ఇలా ప్రచారం చేశారు. దీనిని చూస్తే.. చాలా మందికి మోదీ గుర్తుకువచ్చారు. మొదట చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. చాయ్ అమ్ముకునేవారితో మాట్లాడారు. తర్వాత పారిశుధ్య కార్మికుల పాదాలు కడిగారు. సత్కారాలుచేశారు. ఇలా అనేక స్ట్రాటీజీలు మోదీకి కలిసి వచ్చాయి. ఇప్పుడు ట్రంప్ కూడా ఇదే ఫాలో అవుతున్నారు.ఇక అమెరికా ఎన్నికల్లోనూ ట్రంప్ ఓటుకు నోటును పరిచయం చేస్తున్నారు. ఓటుకు నోటు అనేది దశాబ్దకాలంగా భారత్‌లో బాగా పెరిగింది. ఓటర్లు నేరుగా ఓటేస్తే ఎంత ఇస్తావని అడుగుతున్నారు. తమకు డబ్బులు ఇవ్వలేదని ఆందోళనలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా తెలంగాణలో ఈ సంస్కృతి బాగా పెరిగింది. ఇప్పుడు అమెరికాలో కూడా ఓటుకు నోటు సంస్కృతి వస్తోంది. ట్రంప్‌కు మద్దతు ఇస్తున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నారు. నేరుగా డబ్బులు ఇవ్వకుండా ఓటు వేసేలా మోటివేట్ చేసేందుకు ఓ పిటిషన్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రోజుకు ఒకరు చొప్పున మిలియన్ డాలర్లు ఆఫర్ చేశారు. ఇస్తున్నారు కూడా. ఇది రాజ్యాంగ విరుద్ధమని అమెరిక ప్రభుత్వం విచారణ చేపట్టింది. మస్క్ ఓటుకు నోటు మాత్రమే కాదు.. ట్విట్టర్‌ను ఉపయోగించి ప్రజలను ప్రభావితం చేస్తున్నారు. ఇండియా తరహాలో ఓటరు జాబితాలో తేడాలు.. బ్యాలెట్ బాక్సులు అంటూ ఆరోపణలు చేస్తున్నారు.అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భారతీయ మూలాలున్న ఓటర్లు తక్కువేం కాదు. మొత్తం ఓటర్లలో 6 శాతం భారతీయ అమెరికన్ ఓటర్లు ఉన్నారు. అందుకే ప్రచారంలో అభ్యర్థులు భారతీయులను విస్మరించలేని పరిస్థితి. ప్రధానంగా స్వింగ్ స్టేట్స్‌లో భారతీయుల ప్రభావం ఎక్కువ. ఇక్కడ గెలిచిన నేతలే అమెరికా అధ్యక్షులు అవుతారన్న సెంటిమెంట్ ఉంది. దీంతో భారతీయులకు అభ్యర్థులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇక పోటీలో ఉన్న కమలా హారిస్ భారతీయ మూలాలు ఉన్న నేత. ట్రంప్ భారత్‌తో బలమైన బంధం కోరుకుంటున్న నేత. భారతీయ మూలాలు ఉన్న నేత అధ్యక్షురాలు కావాలని చాలా మంది భారతీయులు కోరుకుంటున్నారు. గతంలో అమెరికా హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌కు ఎన్నికైన తొలి భారత సంతతి మహిళగా ప్రమీలా జయపాల్ కేరళ నుంచి వెళ్లారు. 2016లో హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌కు ఎన్నికలయ్యారు. అమెరికా సెనెటర్‌గా ఎన్నికైన తొలి భారత సంతతి అమెరికన్‌గా కమలా హారిస్ రికార్డుకు ఎక్కారు. అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే.. ఆమె భారత సంతతి తొలి అధ్యక్షురాలు, అమెరికాకు తొలి మహిళా అధ్యక్షురాలిగా చరిత్రకెక్కుతారు.ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలిస్తే భారతీయులకు ఏంటి అన్న లెక్కలు వేస్తున్నారు. ట్రంప్ మొదటిసారి అధ్యక్ష పదవికి పోటీ చేసినప్పుడు అమెరికా భావజాలం విస్తృతం చేశారు. భారతీయ వాసనలు ఉండడంతో సగటు అమెరికన్ కోరుకునే హుందాతనం ఆమెలో కనిపిస్తోంది. అగ్రరాజ్య గౌరవం నిలబెట్టాలన్న తీరు ఆమెలో కనిపిస్తోంది.ఇదిలా ఉంటే.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓట్లు ఎక్కువ వచ్చినా ఓడిపోయే అవకాశం ఉంటుంది. జార్జిబుష్ జూనియర్ మొదటిసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు ఆయన కంటె డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థికి ఎక్కువ ఓట్లు వచ్చాయి. కానీ జార్జిబుష్ జూనియర్ గెలిచాడు. 50 రాష్ట్రాల్లో ఆధిక్యత సాధించడమే కీలకం. ఎక్కువ రాష్ట్రాల్లో మెజారిటీ సాధించడం కీలకం. మొదటి నుంచిర రిపబ్లికన్లు, డెమొక్రాట్ల మధ్య రాష్ట్రాల వారీగా పోరు సాగుతోంది. కొన్ని రాష్ట్రాలు డెమొక్రాట్లకు, కొన్ని రాష్ట్రాలు రిపబ్లికన్లకు మద్దతు ఇస్తున్నాయి.

# ఒకే దేశం ఒకే ఎన్నిక రాజ్యాంగ విరుద్ధం

- సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 02 :**




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నిక అంటూ మాట్లాడుతున్నదని రాజ్యాంగ విరుద్ధమైన దని ప్రజాస్వామ్యం ధ్వంసం చేసే విధంగా ఉందని దేశంలోని లౌకిక మరియు సమైక్య వ్యవస్థకు వ్యతిరేకమని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు గజ్వేల్ మండల ఆరవ మహాసభలు పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది మహాసభలు ప్రారంభానికి ముందు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అన్నారు అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గిన దేశంలో పెట్రోల్ డీజిల్ పై పన్నులు సేస్ విధిస్తూ నిత్యవసర సరుకులు ధరలు పెరగడానికి కారణం అవుతుందని అన్నారు రైతాంగం కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని పేద మధ్యతరగతి ప్రజలపై భారం మోపుతుందని అన్నారు మత విద్వేష ప్రకటనలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలకు పాల్పడుతుందని అన్నారు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేదని రైతు భరోసా ముందుకు నడవడం లేదని అన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, వృద్ధులు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్లు జాడేలేదని అన్నారు ప్రభుత్వం ప్రతిపక్షాలపై విమర్శలు కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు ధరణి భూ నూతన చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు అనేకమంది రైతులు ఆందోళన చెందుతున్నారని రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని తెలిపారు గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపోచమ్మ మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్యాకేజీలు ఇండ్లు స్థలాలు రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి కల్పించి కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని ఈఎస్ఐపిఎఫ్ పైన సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు హమాలీ భవన నిర్మాణం ఆటో డ్రైవర్ల అందరికీ రక్షణ కల్పించాలని సమగ్ర భీమా పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని కోరారు అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది కమిటీ కార్యదర్శిగా సందిటి రంగారెడ్డి ఏకగ్రీవం గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సభ్యులుగా బండ్ల స్వామి, సధాకర్, వెంకట చారి, అయిలయ్య, ఎండి హమ్మద్, స్వామి మహాలక్ష్మి, రాణి లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య నాయకులు వేణుగోపాల్ యాదగిరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## వెంటనే సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 02 :**

సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు.ఇప్పటి వరకు గజ్వేల్ నియోజకవర్గంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు.దాదాపు గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా సగానికి పైగా పత్తిని రైతులు దళారులకు అమ్ముకున్నారని దళారులు పత్తిని 5500 నుండి మొదలుపెడితే 6000 వేల వరకు మాత్రమే క్వింటాలుకు దళారులు చెల్లించి పైసలు దండుకుంటున్నారని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు.దళారులతో కాంగ్రెస్ ప్రభుత్వం కలవడంతో ఇప్పటివరకు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు.అటు దళారులకు లాభం జరుగుతుందని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు.ఇద్దరి మధ్యలో రైతులు నలిగిపోతున్నారని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు.సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద పత్తి క్వింటాలుకు 7500 రూపాయలు చెల్లించాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. ~~గతంలోని కేసీఆర్ ప్రభుత్వహయాంలో సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద ఎంత ధర~~ ఉన్న దానికంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా గతంలో దళారులు చెల్లించాలని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి దళారీ వ్యవస్థను అరికట్టాలని ఇప్పటికైనా దళారులు క్వింటాలుకు ప్రభుత్వం ఇచ్చే రేటు కంటే తక్కువ కొనుగోలు చేస్తే దళారులపై యాక్షన్ తీసుకోవాలని వెంటనే గజ్వేల్ నియోజకవర్గం లో సీసీఐ కొనుగోలు కేంద్రాలను వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. రైతులపై ఈ ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య, రమేష్, రైతులు తదితరులున్నారు

## సిఎం ను కలిసిన వైస్ ఛాన్సలర్



**జయభేరి, గజ్వేల్ ములుగు :**

ములుగు మండలం లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్ గా నియమితులైన డాక్టర్ దండ రాజిరెడ్డి శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఉద్యాన రంగ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు.

## బిసి కమిషన్ చైర్మన్ కు అంబేద్కర్ జ్ఞాపిక

- పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనితా రామకృష్ణ



**జయభేరి, పరకాల, నవంబర్ 2:**

శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అంబేద్కర్ జ్ఞాపికను అందజేసిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, పంచగిరి జయమ్మ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలి

- ఉక్కునగరం పవర్ గ్రిడ్ సంస్థ చీఫ్ మేనేజర్ పి రాజు



**జయభేరి, పరవాడ:**

విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉక్కునగరం పవర్ గ్రిడ్ సంస్థ చీఫ్ మేనేజర్ పి రాజు పిలుపునిచ్చారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా సంస్థ ఆధ్వర్యంలో శనివారం పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు "దేశ శ్రేయస్సు కోసం సంస్కృతి సమగ్రత " అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో 40 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు గాను కే మహాలక్ష్మి, ఎస్పీ ప్రజ్ఞ,వి రాజు ఎంపిక కాగా, ఎమ్ ఉషారాణి,భూపేంద్ర పాల్ ప్రోత్సాహక బహుమతులు గెలుపొందారు. వీరికి పవర్ గ్రిడ్ సంస్థ చీఫ్ మేనేజర్ రాజు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు లలిత కుమారి, లక్ష్మీకాంతం,పవరగ్రిడ్ సంస్థ నుంచి మేనేజర్ అమరదీప్ ,పైలా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర హోంశాఖమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన పైల

**జయభేరి, పరవాడ :**

మండల కేంద్రం అయ్యిన పరవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పరవాడకి విచ్చేసిన రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడి అనితని సీఎం చంద్రబాబు నాయుడు సభా వేదిక వద్ద పరవాడ తెలుగుదేశం పార్టీ నాయుకుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు మర్యాదపూర్వకంగా కలిసి సమావేశ ఏర్పాట్లు గురించి చర్చించారు.

## ఫార్మాసిటీ మెట్రోకెమ్ ఏపిఐలో కంపెనీలో ప్రమాదం

- రియాక్టర్ పెలడంతో నలుగురు కార్మికులకి స్వల్ప గాయాలు




**జయభేరి, పరవాడ:**

జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లో శనివారం రాత్రి సుమారు 9:00 గంటల ప్రాంతంలో పెద్ద శబ్దంతో రియాక్టర్ పేలింది. కంపెనీ ప్రొడక్షన్ బ్లాక్ లో రియాక్టర్ పేలుడు కారణంగా అద్దాలు పగిలి ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. బి షిఫ్ట్ లో ఉన్న కార్మికులను బయటకు రావడంతో నలుగురు కార్మికులకు స్వల్ప గాయాలు అయ్యినట్టు తెలిసింది కంపెనీలో పేలుడు కారణంగా విద్యుత్ సరఫరా మొత్తము నిలిచిపోయింది బ్లాక్ మొత్తము దెబ్బ తింది కంపెనీ అంతా గాఢాంధకారం అలుముకుంది. అగ్నిమాపక సకటాలు లోనికి ప్రవేశించాయి. ప్రమాదానికి సంబంధించి మరింత సమాచారం తెలిపేందుకు కంపెనీ యాజమాన్యం అందుబాటులోకి రాకపోవడంతో ప్రమాదం ఎలా జరిగింది అని తెలియడం లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి పరవాడ పర్యటన ముగించిన కొద్ది గంటలకే ఫార్మా లో పెను ప్రమాదం సంభవించడం ఆందోళన కలిగిస్తుంది.

## సంచలనం సృష్టిస్తున్న కాంగ్రెస్ అధిష్టానం ఇంటర్నల్ సర్వే

**జయభేరి, హైదరాబాద్:**

రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పిస్తే పరిస్థితి ఎలా ఉండబోతోంది ? ఎంతమంది ఎమ్మెల్యేలు రేవంత్ వర్గంగా ఉన్నారు ? ఒకవేళ ఆయన పార్టీ మారితే ఎంతమంది ఆయన వెంట వెళ్తారు ? కేబినెట్ లో ఎంతమంది రేవంత్ వర్గం ఉన్నారు. ఈ అంశాలపై కాంగ్రెస్ అధిష్టానం ఇంటర్నల్ సర్వే చేయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. కేబినెట్ లో రేవంత్ వర్గం – సీతక్క. 65 మంది ఎమ్మెల్యేల్లో రేవంత్ వర్గం ఐదు నుంచి 8 మందినని తేలింది. మొదట్లో రేవంత్ వర్గం 25 నుంచి 30 మంది ఎమ్మెల్యేలు ఉంటారని ప్రచారం నడిచింది.

# కులగణన సర్వేలో ప్రజలను భాగస్వాములను చేయాలి

- అవగాహన కార్యక్రమంలో కార్యకర్తలకు పిలుపునిచ్చిన
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**జయభేరి, పరకాల, నవంబర్ 2:**




కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ లోని డిసిసి భవన్ లో ఏఐసీసీ ఆదేశానుసారం టిపిసిసి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగనన సర్వేపై అవగాహన సమావేశం లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. కుల గణన కార్యక్రమం ద్వారా సామాజిక సమానత్వం, సంక్షేమం, అభివృద్ధి సాధించేందుకు ఉద్దేశించిన అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కుల గణన సర్వే కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయడం, వివిధ వర్గాల ప్రజలను భాగస్వాములుగా చేస్తున్నామని, నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం, పట్టణం వద్ద నాయకులతో, కార్యకర్తలతో సదస్సులు నిర్వహిస్తామన్నారు. ప్రతి వర్గానికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, ప్రతి దశలో పర్యవేక్షణ, తనిఖీల ద్వారా కుల ఘణన లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతుందన్నారు.

# గుంతల రహిత రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు

- రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మత్తులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం
- సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారుల రాష్టంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- మిషన్ పాత్ హోల్ ఫ్రీ ఏపీ "పేరిట రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతులు

**జయభేరి, పరవాడ :**



అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో శనివారం రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే తమ ధ్యేయం అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. పరవాడలో గుంతలు పడిన రోడ్లను పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు. గుంతల రోడ్లు నరకానికి రహదారులు అని. రోడ్ల మీద గర్భిణీలు డెలివరీ అయ్యారని.ఈ పాపం గత పాలకులదే అంటూ మండిపడ్డారు. తాను ఎక్కడకు వెళ్ళినా పరదాలు లేవు, చెట్లు కొట్టడం లేదు. మళ్లీ రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి. మంచి రోడ్లు వస్తాయని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలను,మద్యాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చారని వ్యాఖ్యలు చేశారు. సంక్రాంతి నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లను సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్లు బాగుంటేనే రాష్ట్రం పురోగతి సాధిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలన్నారు. డబ్బులు ఊరికనే రావని సంపద సృష్టిస్తే డబ్బులు వస్తాయన్నారు. రూ.860 కోట్లు తో రాష్ట్రంలో మొత్తం గుంతలు పూడుస్తున్నామన్నారు. రాష్ట్రంలో జగన్ విధ్వంసం సృష్టించారన్నారు. గాడి తప్పిన వ్యవస్థలను గాడిలో పెడతానని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని రోడ్లు వేస్తామని ఇందుకోసం ఒక పక్కా ప్రణాళిక వేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. సంక్రాంతి లోగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని రోడ్ల పైన గుంతలు పూడ్చే బాధ్యత తీసుకోవాలని అక్కడే మంత్రి జనార్ధనరెడ్డికి ముఖ్యమంత్రి స్పష్టం చేసారు. 201419 కాలంలో 24 వేల కిలో మీటర్ల రోడ్లు వేసామని గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి, అనకాపల్లి జిల్లా ఉన్నత అధికారులు,మాడుగుల,పెందుర్తి,అనకాపల్లి ,యలమంచిలి ఎమ్మెల్యేలు, నియోజకవర్గం పార్టీ ఇంచార్జిలు,టీడీపీ నాయుకులు,కూటమి నాయుకులు తదితరులు పాల్గొన్నారు.




## స్థానికలకు ఉపాధి అవకాశాలు కలిపిస్తూ కాలుష్యన్ని అరికట్టండి

- ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుకి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి వినతిపత్రం అందజేత

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలంలో ఫార్మా, రాంకీ కాలుష్యం అరికట్టాలని, తాడి, మూల స్వయం వరం, సోమనాయుడుపాలెం గ్రామాలను తరలించాలని, ఫార్మా ఎన్ టి పి సి నిర్వాసితులకు 75%ఉపాధి కల్పించాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని ఫార్మా పరిశ్రమల ప్రమాదాలు అరికట్టాలని తెలియజేస్తూ శనివారం పరవాడ విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి . సత్యనారాయణ మెమోరాండం అందజేశారు. ముందుగా సీఎంకి వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నిస్తే పోలీసులు గని శెట్టిని అడ్డగించారు. ఆ తరువాత కొంత దూరం సభా ప్రాంగణం నుండి తీసుకొనివెళ్లిన అనంతరం ప్రజల నుండి వినతలు తీసుకునే సమయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని గనిశెట్టి అన్నారు. ముఖ్యమంత్రి ఆంక్షలు లేవు అని ప్రకటిస్తూ ఉంటే కొంతమంది పోలీసులు అతి ఉత్సాహాన్ని ప్రదర్శించి సిఐటియు కార్యకర్తలని అడ్డగించారని గని శెట్టి మండిపడ్డారు. అచ్చుతాపురం ఎస్సీ జడ్ లో అభిజిత్ కార్మికులను బారీ కేడ్లు పెట్టి అడ్డగించారని తెలియజేశారు. 21 రోజులుగా వేతనాలు లేక ఆకలితో అలమటిస్తున్న అభిజిత్ కార్మికులు మెమోరండం అందజేయకుండా చేశారన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం తాడి గ్రామం తరలింపు గురించి ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.



## మత్స్యకారులకు ఉద్యాగాలు కల్పించాలి

■ ముఖ్యమంత్రి కి వినతిపత్రం అందజేసిన చింతకాయల

జయభేరి, పరవాడ:

రాష్ట్రములో రహదారులు, మరమ్మత్తులు పూర్చే కార్యక్రమంకు శంకుస్థాపనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని రాష్ట్ర మత్స్యకార నాయకుడు ,ముత్యాలమ్మపాలెం సర్పంచ్ ,ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతకాయల సూజాత ముత్యాలు వినతిపత్రం అందజేసారు. స్థానిక పరిశ్రమలలో స్థానికులకు, మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని గతంలో పరిశ్రమలు ఇచ్చిన హామీలను నెరవేచ్చే విధంగా యాజమాన్యంతో మాట్లాడాలని ఆ వినతిపత్రంలో కోరారు.

## నేడే విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

■ దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలకు పరిష్కారం



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ శాఖ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడిఈ ఎస్. సైదులు, ఏ ఈ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉదయం 10:30 నుంచి 1:00 వరకు ఈ సమావేశం నిర్వహిస్తామని, దీర్ఘకాల సమస్యలు కానీ ఏదైనా పరిష్కరించలేని కంప్లైంట్ లు ఉంటే ఈ సమావేశంలో పాల్గొని ప్రజలు రాతపూర్వకంగా సర్వీసు కనెక్షన్ నంబరు, వినియోగదారుడి పేరు, తండ్రి పేరు, చిరునామా వివరాలు రాసి పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ మోటార్ పంపు సెట్లకు కెపాసిటర్ పని విధానంలో వివరించడం జరుగుతుందని తెలియజేసినారు.

## తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు



జయభేరి, దేవరకొండ :

గిరిజన మహిళా డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ జిపి. జ్ఞానేశ్వరి, వైస్ ప్రిన్సిపల్ డి. స్వాతి, అధ్యాపక బృందం, విద్యార్థినిలు సంతోషంతో తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి శనివారం హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకుల విద్యార్థునిలకు డైట్ కాస్మెటిక్ చార్జీలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినందుకు చాలా సంతోషంగా ఉందని విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని గుర్తు చేశారు.

## ఘనంగా సత్కారం అభినందనలు



జయభేరి, దేవరకొండ :

ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు R శ్రీరామ్ కి ఘనంగా సత్కారం అభినందనలు. స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ ఆఫీస్ నందు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ కి అధ్యక్షులుగా ఎన్నుకోబడిన ఆర్ శ్రీరాంని కామ్రేడ్స్ ఘనంగా సత్కరించుకోవడం జరిగినది ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనకై అవిశ్రాంతంగా కృషి చేస్తానని తెలిపారు. అహర్నిశలు కామ్రేడ్స్ సంక్షేమం కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని, బ్యాంకు ఉద్యోగుల సమస్యల పైన పోరాడుతానని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ అధ్యక్షులు శ్రీధర్ , నల్గొండ AO module ఆర్గనైజింగ్ సెక్రటరీ N V T శాలువాలతో సత్కరించి బొకేలు అందజేసినారు.

## టీటీడీ చైర్మన్ కు శుభాకాంక్షలు

■ దమ్మాయిగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దుర్గాప్రసాద్ గౌడ్



జయభేరి, దమ్మాయిగూడ, నవంబర్ 2:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి తిరుమల దేవస్థానానికి నూతనంగా టీటీడి చైర్మన్ గా బి.ఆర్.నాయుడు ఎన్నికైన శుభ సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్రంలోని దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు రామారావు, దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డి. ప్రసాద్ గౌడ్ వారిని కలిసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# తిరుమలలో దళారి వ్యవస్థపై నిఘా



జయభేరి, తిరుమల, నవంబర్ 2:

తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఒక్కొక్కరిది ఒక్కో ప్రయాస. ఎలాగైనా తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలన్న ఆత్రుత. సామాన్యుడి నుంచి సంపన్నుడి దాకా వెంకన్న దర్శనం కోసం చేసే ప్రయత్నం కొందరు దళారులకు వ్యాపారంగా మారింది. ఇందులో భాగంగానే సిఫారసు లేఖలకు గిరాకీ నెలకొంది. ఆన్లైన్, ఆఫ్లైన్ లో శ్రీవారి దర్శనం టికెట్లు లభించని కొందరు భక్తులు, సిఫారసు లేఖలు దక్కని మరికొందరు అవసరమే ఆసరాగా తిరుమలలో దళారీల దందా కొనసాగుతోంది. కొండపై దళారు వ్యవస్థకు మంగళం పడేలా ఎన్నో చర్యలు చేపట్టిన టిటిడి పటిష్ఠ నిఘా కొనసాగిస్తోంది. అయినా ఏదో ఒకలా దళారీల దందా కంటిన్యూ అవుతూనే ఉంది. ఇందులో భాగంగానే వీఐపీల సిఫారసు లేఖలు దళారీలకు ఆదాయ వనరుగా మారిపోయింది. ప్రజా ప్రతినిధులకు, ప్రముఖులకు పీఆర్వోలు, పీఏలుగా వ్యవహరిస్తున్న కొందరు దళారీలతో చేతులు కలిపి వెంకన్న దర్శనంలో చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇలా అడ్డంగా దొరికిపోతున్నారు.ఇలా శ్రీవారి దర్శనం కోసం దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు దర్శనం టికెట్లు, వసతి గదులు అధిక ధరలకు విక్రయించి జేబులు నింపుకుంటున్నారు. కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక తిరుమల ప్రక్షాళన పై దృష్టి సారించడంతో తిరుమలలో దళారీల దందాకు కళ్లెం వేసేలా నిఘా పెరిగింది. టీటీడీ విజిలెన్స్ వింగ్, పోలీసు శాఖ సంయుక్తంగా దృష్టి సారించి దళారీలను ఏరి వేసే పని ప్రారంభమైంది. సి ఆర్ ఓ ఆఫీస్, జేఈవో కార్యాలయం, ఎంబీసీ 34, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ల వద్ద నిఘా పెరిగింది. అనుమానితులను అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్న విజిలెన్స్ వింగ్ దళారీ వ్యవస్థలో అసలు సూత్రధారుల పాత్రలను బయటపెడుతోంది. గత ఐదేళ్లుగా తిరుమలలో కొనసాగిన దళారీల దందాపై నమోదైన కేసులను పరిశీలిస్తోంది. 2019లో 50, 2020లో 34, 2021లో 46, 2022 లో 72, 2023లో 57, 2024లో ఇప్పటిదాకా 38 కేసులు నమోదయినట్లు టీటీడీ విజిలెన్స్ విభాగం లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4నెలల్లో 18 కేసులు నమోదు కాగా దళారులు, ఇతర మోసగాళ్ళ మోసాలపై 64 వరకు ఫిర్యాదులు విజిలెన్స్ కు వచ్చాయి. ఈ మధ్యనే వైసీపీ ఎమ్మెల్సీ పిఏ వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్లను రూ. 65 వేలకు విక్రయించినట్లు తిరుమల వన్ టౌన్ పిఎస్ లో కేసు నమోదు అయింది. పుదుచ్చేరి సీఎం కార్యాలయం నుంచి సిఫారసు లేఖను పొందిన దళారీ విఐపి బ్రేక్ దర్శనం టికెట్లను విక్రయించి అడ్డంగా దొరికిపోయాడు. ఇక తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం అతిథి గృహాల్లోనూ దళారీల దందా కొనసాగుతున్నట్లు విజినెస్ గుర్తించింది. లాకర్లు తీసుకునే భక్తులను బురిడీ కొట్టించిన ఆన్ లైన్ మోసగాడి వ్యవహారం కూడా వెలుగు చూసింది. ఆదార్ తో శ్రీవారి దర్శనం గదులను తరచూ తీసుకునే వారిని గుర్తించేందుకు టీటీడీ ఆధార్ సీడింగ్ ను కూడా ప్రారంభించబోతుంది. ఈ మేరకు అనుమతులు తీసుకున్న టిటిడి, రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయగానే పూర్తిస్థాయిలో ఆధార్ డేటాతో దళారులను గుర్తించే పని చేపట్టనుంది. దళారీలను ఏరివేసేందుకు టెక్నాలజీని కూడా అందుబాటులోకి టీటీడీ తీసుకురాబోతోంది. దళారులను గుర్తించేందుకు టోల్ ఫ్రీ నంబర్ 18004254141 ను కూడా అందుబాటులోకి తెచ్చింది టీటీడీ విజిలెన్స్.ఇక విఐపి సిఫారసు లేఖలే దళారీల దందా కు ఆదాయ వనరుగా మారిపోగా మరోవైపు సిఫారసు లేఖలపై ఒక్కొక్కరిది ఒక్కో వాదనగా మారిపోయింది. తెలంగాణ నుంచి వచ్చే విఐపి సిఫారసు లేఖలను అనుమతించని టీటీడీ వైఖరి పై ఆ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల డిమాండ్ ఇప్పుడు చర్చగా మారింది. తెలంగాణ ప్రజా ప్రతినిధులు స్వయంగా వస్తే దర్శనం అవకాశం కల్పిస్తున్న టీటీడీ సిఫారసు చేస్తే అనుమతించని పరిస్థితి ఉంది. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నేతలందరూ టీటీడీ తమ సిఫారసులను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడి వస్తోందిఇలా సిఫారసు లేఖల వ్యవహారంపై తెలంగాణ ప్రజా ప్రతినిధుల వార్నింగ్ ను పట్టించుకోని టీటీడీ ఇప్పటిదాకా దీనిపై ఏ నిర్ణయము తీసుకోలేదు. అయితే సిఫారసు లేఖలపై కొందరు స్వామీజీల వాదన మరోలా ఉంది. అసలు విఐపి సిఫారసు లేఖలనే రద్దు చేయాలని డిమాండ్ వినిపిస్తున్నారు.. శ్రీవారి దర్శనంలో అందరూ సమానులే అని ఏపీ సాధు పరిషత్ స్వామీజీలు పేర్కొంటున్నారు.ఇలా సిఫారసు లేఖల పై ఎవరి వాదన ఎవరిది కాగా, తిరుమలలో సిఫారసు లేఖలే కొందరు దళారీలకు పెట్టుబడిగా మారిపోయింది. దీంతో సిఫారసు లేఖల వ్యవహారం పై ఏపీ సర్కార్ నిర్ణయం ఏంటి, కొత్త పాలక మండలి ఈ సమస్యను ఎలా ఎదుర్కోబోతోందన్నదే సవాలుగా మారబోతోంది.



# పోలవరంపై వైసీపీ రాజకీయాలు

జయభేరి, ఏలూరు, నవంబర్ 2:



ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఏపీ విషయంలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తోంది. అయితే ఇదే అదునుగా చాలా విషయాలను తెరపైకి తెస్తున్నారు జగన్. చంద్రబాబుకు ట్రాప్ చేసే పనిలో పడ్డారు.పోలవరం ప్రాజెక్టుపై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న ఆలోచనతో ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం సానుకూలంగా స్పందించింది. అమరావతి రాజధానితో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. అంతవరకు ఒకే కానీ మరోసారి పోలవరం ప్రాజెక్టును రాజకీయం చేసే పనిలో పడింది వైసిపి. ఈ ఎన్నికల్లో వైసీపీ దారుణ పరాజయం చవిచూసింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఈ తరుణంలో ఏపీలో ఎలా పుంజుకోవాలి అని ఆలోచిస్తోంది వైసిపి. గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం పై వ్యతిరేకత పెంచడంలో పోలవరం ప్రాజెక్టు ఒక అస్త్రంగా మారింది అప్పటి విపక్షాలకు. ఇప్పుడు అదే పోలవరం ప్రాజెక్టును అడ్డం పెట్టుకుని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని భావిస్తోంది వైసిపి. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. కేంద్రంలో కీలక భాగస్వామిగా ఉన్న టిడిపి ఈ విషయంలో ఏం చేస్తున్నట్టు అని జగన్ ప్రశ్నిస్తున్నారు. పోలవరం ఎత్తు తగ్గింపు చేస్తున్నారని.. అయినా చంద్రబాబు స్పందించడం లేదని వైసీపీ అధినేత తాజాగా ప్రశ్నించారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా నిలిచే పోలవరం విషయంలో చంద్రబాబు చేస్తున్న నిర్లక్ష్యం రాష్ట్రానికి శాపంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు జగన్. పోలవరం ప్రాజెక్టు గరిష్ట ఎత్తు 45.72 మీటర్లకే సవరించిన అంచనాలకు ఒప్పించాలని ఆయన తాజాగా డిమాండ్ చేశారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా ట్వీట్ చేశారు.వాస్తవానికి పోలవరం గరిష్ట ఎత్తు 45.72 మీటర్లుగా డిజైన్ చేశారు. అయితే దానిని 41.15 మీటర్లకు తగ్గించారన్నది వైసీపీ నుంచి వస్తున్న ఆరోపణ. దీంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుందని.. 194.6 టీఎంసీలు ఉండాల్సిన నీటి నిల్వ.. 115 టీఎంసీలకే పడిపోతుందని వైసిపి కొత్త వాదనలను తెరపైకి తెచ్చింది. నిపుణులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెబుతోంది. ఎత్తు తగ్గింపు వల్ల కుడి ఎడమ ప్రధాన కాలువల పరిధిలో శివారు ఆయకట్టుకు నీరు అందదని ఆందోళన వ్యక్తం చేస్తోంది వైసిపి. 2018లో తెచ్చిన డిమాండ్లను జగన్ తెరపైకి తేవడం విశేషం. అప్పట్లో విభజన హామీల అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయారని జగన్ ఆరోపించారు.కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న ఏపీకి ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని జగన్ చెప్పుకొచ్చేవారు. పదేపదే ఎన్డీఏ నుంచి బయటకు రావాలని సవాల్ చేసేవారు. అదే సమయంలో వైసీపీ బీజేపీతో స్నేహానికి తహతహలాడేది. ఈ తరుణంలో చంద్రబాబు జగన్ ట్రాప్ లో పడ్డారు. వన్ ఫైన్ మార్నింగ్ ఎన్డీఏ నుంచి బయటకు వచ్చేసారు. అప్పటినుంచి చంద్రబాబుకు, తెలుగుదేశం పార్టీకి కష్టాలు ప్రారంభమయ్యాయి. మరోసారి అదే వ్యూహంతో జగన్ ముందుకు కదులుతున్నట్లు తెలుస్తోంది. అయితే గత అనుభవాల దృష్ట్యా చంద్రబాబు వెనక్కి తగ్గుతారా? జగన్ ట్రాప్ లో పడతారా? అన్నది తెలియాల్సి ఉంది.



## మరో 40 ఏళ్ల కోసం బాబు ప్లాన్

జయభేరి, విజయవాడ, నవంబర్ 2:

ప్రాంతీయ పార్టీ నాలుగు దశాబ్దాల పాటు మనగలగడం అసామాన్యం. కానీ తెలుగుదేశం పార్టీ మాత్రం దానిని అధిగమించింది. పుష్కరకాలం ఎన్టీఆర్ ఆ బాధ్యతలు చూడగా.. మూడు దశాబ్దాలకు పైగా పార్టీని నడిపించారు చంద్రబాబు. తెలుగుదేశం పార్టీలో సీనియర్లకు కొదువ లేదు. పార్టీ ఆవిర్భావం నుంచి అంటిపెట్టుకున్న నాయకులు కూడా ఉన్నారు. చంద్రబాబుతో సమకాలీకులు కూడా ఉన్నారు. చంద్రబాబు సర్కారులో కీలక పదవులు అనుభవించిన వారు ఉన్నారు. అయితే చాలామంది సీనియర్లు రిటైర్మెంట్ ఆలోచనలో ఉన్నారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో సీనియర్లు పక్కకు తప్పుకున్నారు. తమకు తాముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. చాలామంది తమ వారసులను తెరపైకి తెచ్చారు. అయితే ఇక్కడే ఒక పరిణామం. ఎన్నికల్లో పోటీ చేసి చాలామంది సీనియర్లు గెలిచారు కూడా. కానీ వారికి సైతం మంత్రి పదవులు దక్కలేదు. అటు నామినేటెడ్ పదవుల్లో సైతం యువతకు ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు. దాదాపు అన్ని కొత్త మొఖాలే. తెలుగుదేశం పార్టీ మరో నాలుగు దశాబ్దాల పాటు ఉనికి చాటుకోవాలంటే.. యంగ్ జనరేషన్ కు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు నారా లోకేష్‌ను దృష్టిలో పెట్టుకొని సైతం యంగ్ టీంను రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. అయితే చంద్రబాబు సన్నిహిత నేతలు సైతం అలా పక్కకు తప్పుకున్నారు. వారి ప్లేసులో వారసులు వచ్చారు. చంద్రబాబుకు తండ్రులు సపోర్ట్ చేస్తే.. లోకేష్ కు తనయులు ఇప్పుడు మద్దతుగా నిలవడం విశేషం. ఇదంతా పక్కా ప్లాన్ తోనే జరుగుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. విశ్లేషకులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈసారి తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన పదిమందికి మంత్రి పదవులు దక్కాయి. చంద్రబాబుతో పోటీగా రాజకీయం చేసిన హేమాహేమీలను సైతం పక్కన పడేశారు. అయితే అది పార్టీ కోసం తీసుకున్న నిర్ణయం కావడంతో సీనియర్లు ఎవరు అసంతృప్తి వ్యక్తం చేయలేదు. మరోసారి అసంతృప్తి వ్యక్తం చేసి వైసిపి కి ఛాన్స్ ఇస్తే.. తమ వారసుల రాజకీయ భవిష్యత్తు కూడా ఇబ్బంది అవుతుందని సీనియర్లకు తెలుసు. అందుకే ఈ విషయంలో సీనియర్లు మౌనంగా ఉన్నారు. పదవులు దక్కలేదన్న అసంతృప్తి ఎక్కడా కనిపించకుండా చూసుకుంటున్నారు.ఎన్నికల్లో సీనియర్ నేతలుగా ఉన్న అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు, గౌతు శ్యామసుందర శివాజీ, జెసి ప్రభాకర్ రెడ్డి, పతివాడ నారాయణ స్వామి నాయుడు లాంటి నేతలు పక్కకు తప్పుకున్నారు. అవకాశం ఉన్నచోట వారి వారసులను తెరపైకి తెచ్చారు. చంద్రబాబు పిలిచి మరీ వారికి టిక్కెట్లు ఇచ్చారు. వారంతా ఎమ్మెల్యేలుగా గెలిచారు. అయితే నేతల వారసులకు సంబంధించి టీజీ వెంకటేష్ కుమారుడు టీజీ భరత్ కు మాత్రమే మంత్రి పదవి దక్కింది. అయితే చాలామందికి ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేకపోయినా, కొత్తగా గెలిచినా మంత్రి పదవి ఇచ్చారు చంద్రబాబు. ఇదంతా ఓ నాలుగు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీ ఉనికి కోసమేనని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఆంజనేయ,అయ్యప్ప స్వాముల అనుగ్రహం పొందాలి

■ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

జయభేరి, పీ ఏ పల్లి :



ఆంజనేయ, అయ్యప్ప స్వాముల అనుగ్రహం ప్రతి ఒక్కరు పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అకాంక్షించారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అన్నారు.శనివారం పిఏపల్లి మండలం రోళ్లకల్ గ్రామంలో గొల్లి గిరి ఇంట్లో ఏర్పాటు చేసిన ఆంజనేయ,అయ్యప్ప స్వాముల పూజా కార్యక్రమంలో మాజీ ఎమెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన తెలిపారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో ఆలయాలకు మహర్దశ వచ్చింది అని ఆయన గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో ఆలయాలకు పునర్వైభవం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఆ డ్రెస్ చూసి అవాక్కయ్యా..

1999లో వచ్చిన 'దిల్బర్ దిల్బర్' పాటకున్న క్రేజే వేరు. మిస్ యూనివర్స్ సుస్మితా సేన్ ఆడిపాడిన ఈ పాటకు ఫిదా అవ్వని నాటితరం కుర్రకారు లేరు. అయితే.. 2018లో 'సత్యమేవ జయతే' సినిమా కోసం ఈ పాటను రీమిక్స్ చేశారు. ఇందులో బాలీవుడ్ ఐటమ్ గర్ల్ నోరా ఫతేహి వేసిన స్టెప్పులకు నేటితరం కుర్రాళ్లు నోరెళ్లబెట్టారు. అయితే.. ఈ పాట కోసం తాను ధరించాల్సిన డ్రెస్ మరీ పొట్టిగా ఉండటంతో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిందట నోరా. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో నాటి సంగతులను చెప్పుకొచ్చింది. 'దిల్బర్ దిల్బర్' పాట రీమిక్స్ అనగానే నోరా ఎగిరి గంతేసిందట. దీన్ని మామూలు ఐటం సాంగ్‌స్లా కాకుండా.. ప్రత్యేకంగా చేయాలనుకున్నదట. ఆమాటే ఆ చిత్ర నిర్వాహకులతోనూ చెప్పిందట. కానీ, అప్పుడు వాళ్లు ఇచ్చిన కాస్ట్యూమ్స్ చూసి ఒక్కసారిగా అవాక్కయ్యిందట. "వాళ్లిచ్చిన జాకెట్ చాలా చిన్నగా ఉంది. నాకు ఏమాత్రం నచ్చలేదు. నన్ను మరీ అంత సెక్సువలైజ్ చేసి చూపించకండని వారికి చెప్పాను. చేసేది సెక్సీ సాంగే అయినా.. మరీ అసభ్యకరంగా ఉండొద్దని కోరాను. ఇంత చిన్న బట్టలు వేసుకోలేను.. ఇంకేమైనా ఇవ్వండని అడిగాను. తర్వాతి రోజు మరో బ్లౌజ్ రెడీ చేశారు. అది కూడా చిన్నగానే అనిపించొచ్చు. కానీ, ముందు ఇచ్చినదాని కంటే అది ఎంతో మెరుగ్గానే ఉంది!" అని నోరా ఫతేహి చెప్పుకొచ్చింది. తనకు ఏమాత్రం ఇష్టం లేకున్నా.. తానేంటో నిరూపించుకోవాలనే ఆ సాంగ్‌లో నటించానని చెబుతున్నది నోరా. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. కెనడాకు చెందిన ఈ యాక్టర్ కమ్ డ్యాన్సర్.. తన అందం, నృత్యంతో అభిమానులను అలరిస్తున్నది. బాహుబలి 1లోనూ 'మనోహరా..' పాటలో మెరిసి.. తెలుగువారికి పరిచయమైంది. ప్రస్తుతం వరుణ్ తేజ్ హీరోగా వస్తున్న 'మట్కా'లోనూ నటిస్తున్నది.





# ఆ సినిమా కోసం బీడీలు కాల్చాను

సినిమాల పాత్రల పర్‌ఫెక్షన్ కోసం హీరోలే కాదు హీరోయిన్లు కూడా ఎక్కడా తగ్గేదేలే.. అంటోంది అందాల తార నభా నటేష్. ఇటీవల ప్రియదర్శితో కలిసి 'డార్లింగ్' సినిమాతో పలకరించిన ఆమె ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా వున్నారు. అందంతో పాటు అభినయం కూడా తెలిసిన కథానాయికలు అరుదుగా వుంటారు. అలాంటి కోవలోకి వస్తుంది నభా నటేష్. అయితే ఆమె ఇటీవల తన మొదటి సినిమా అవకాశం గురించి, ఆ పాత్ర కోసం ఆమె చేసిన హోమ్ వర్క్ గురించి మీడియాతో మాట్లాడారు. కన్నడలో శివ రాజ్‌కుమార్ పక్కన వజ్రకాయలో అవకాశం వచ్చింది. ఓ పల్లెటూరి అమ్మాయిలా అందులో కనిపించాను. ఈ సినిమా కోసం వచ్చిన చాలా అవకాశాల్ని కూడా వదులుకున్నాను. ఈ సినిమా కోసమే హార్స్ రైడింగ్ నేర్చుకున్నాను. అంతేకాదు నాకు అసలు పొగ అంటే పడదు. కానీ పాత్ర కోసం బీడీలు కాల్చాను. ఆ వాసన భరించలేక రెండ్రోజులు ఏమీ తినలేకపోయాను. అయితే నా కష్టానికి తగిన ప్రతిఫలం, గుర్తింపు నాకు ఆ సినిమాతో లభించింది' అంటూ చెప్పుకొచ్చారు.



# మెగాస్టార్ చిరంజీవిని కలిసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మెగాస్టార్ చిరంజీవిని మర్యదపూర్వకంగా కలిశారు. నేడు మధ్యాహ్నం చిరంజీవి ఇంటికి వెళ్లిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చిరుకు పుష్పం గుచ్చం ఇచ్చి దీపావళి శుభాకాంక్షలు తెలిపాడు. అనంతరం శాలువాలు కప్పుకుని ఒకరిని ఒకరు సత్కరించుకున్నారు. ఇక ఈ సమవేశంలో వీరిద్దరు పలు అంశాలపై చర్చించారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలను అటు చిరంజీవితో పాటు కిషన్ రెడ్డి ఎక్స్ వేదికగా పంచుకున్నారు. చలనచిత్ర పరిశ్రమకు చేసిన కృషి ద్వారా చాలామందికి స్ఫూర్తిని ఇచ్చారని. అలాంటి వారిని కలవడం ఎప్పుడు ఆనందంగానే ఉంటుందని కిషన్ రెడ్డి రాసుకొచ్చాడు.

# అమరన్‌కు రజనీ అభినందన

ఆర్మీ మేజర్ వరదరాజన్ నిజ జీవితం ఆధారంగా తెరకెక్కించిన చిత్రం 'అమరన్'. శివకార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటించారు. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకుడు. అగ్ర నటుడు కమల్‌హాసన్, ఆర్.మహేంద్రన్ నిర్మించారు. ఇటీవలే విడుదలైంది. శ్రేష్ఠ్ మూవీస్ పతాకంపై సుధాకర్ రెడ్డి, నిఖితా రెడ్డి తెలుగులో రిలీజ్ చేశారు.

సూపర్‌స్టార్ రజనీకాంత్ ఈ సినిమాను ప్రత్యేకంగా వీక్షించారు. అనంతరం తన మిత్రుడు కమల్‌హాసన్‌కు ఫోన్ చేసి అభినందించారు. దేశభక్తి నేపథ్యంలో స్ఫూర్తివంతమైన చిత్రాన్ని తీశారని రజనీకాంత్ ప్రశంసించారు. విడుదలైన అన్ని కేంద్రాల్లో అద్భుతమైన స్పందన లభిస్తున్నదని నిర్మాతలు సుధాకర్ రెడ్డి, నిఖితా రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com